**CENTRAL BOARD OF SECONDARY EDUCATION**

**CLASS XII (2024 – 2025)**

**TELUGU TELANGANA (189)**

**Answer Key & Marking Scheme**

**Time : 3 hours** **Marks : 80**

**భాగం - ఎ Part - A**

**(అపరిచిత గద్యాంశముల విభాగం)**

**1.** ఈ విభాగంలో ఇవ్వబడిన రెండు గద్యాంశములలో ఒకదానిని ఎంచుకొని సరియైన జవాబులు రాయాలి. 5X1=5

I. C) తరగతి గది బయట ఉండి 1 మార్కు

II. B) ఆవేదన, కసి, ఆవేశం 1 మార్కు

III. D) తెలంగాణ రావిశాస్త్రి 1 మార్కు

IV. B) శ్రీశ్రీ స్మారక స్వర్ణపతకం 1 మార్కు

V. B) తెలంగాణ భాష 1 మార్కు

( లేదా )

VI. C) సేవకు 1 మార్కు

VII. A) భీముడు 1 మార్కు

VIII. C) సత్సంతానాన్ని 1 మార్కు

IX. D) మానవ జీవితం 1 మార్కు

X. D) ప్రైవసీని 1 మార్కు

( పరిచిత పద్య మరియు గద్యాంశ విభాగము )

2. a) ఇందులో ముందుగా పద్యభాగం నుండి పద్యాంశము ఉంటుంది పద్యమును చదివి, సరైన సమాధానాలను రాయాలి.

5X1=5

I. A) బస్సు 1 మార్కు

II. C) చార్ మీనార్ 1 మార్కు

III. B) కవి కోకిలతో 1 మార్కు

IV. C) నౌబత్ పహాడ్ 1 మార్కు

V. D) కనపర్తి రామచంద్రాచార్యులు 1 మార్కు

b) ఈ క్రింది పరిచిత గద్యము చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి.

5X1=5

I. C) సృజనాత్మకత 1 మార్కు

II. A) కొత్త దానాన్ని అంగీకరించడం 1 మార్కు

III. C) ఆలోచించడం 1 మార్కు

IV. B) కార్యశీల విజ్ఞానం 1 మార్కు

V. D) సృజన శీలత 1 మార్కు

## భాగం - బి PART-B

### (వ్యాకరణ విభాగం )

3. a)అలంకారాలు :- 5 × 1 = 5

I. A ) ఉపమా 1 మార్కు

II. C ) అతిశయోక్తి 1 మార్కు

III. C ) ఉపమేయంలోనూ ఉపమానంలోనూ సమానంగా ఉన్న లక్షణము లేక ధర్మము 1 మార్కు

IV. A) వర్ణింపబడు వస్తువు 1 మార్కు

V. C) అతిశయోక్తి 1 మార్కు

VI. A) శ్రీరాముడు ఒక బాణము తో ఏడు మద్ది చెట్లను పడగొట్టెను. 1 మార్కు

VII. A) అనేక అర్థాలకు ఆశ్రయమైంది శ్లేషా లంకారం. 1 మార్కు

b) ఛందస్సు : 5 × 1 = 5

( సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్ )

I. C) స భ ర న మ య వ 1 మార్కు

II. A) మత్తేభం 1 మార్కు

III. C) 14వ అక్షరం 1 మార్కు

IV. B ) 8 1 మార్కు

V. B ) ఆటవెలది 1 మార్కు

VI. B ) ప్రతి పాదానికి ఒక సూర్య గణము రెండు ఇంద్రగణాలు రెండు సూర్య గణాలు ఉంటాయి. 1 మార్కు

VII. C) ప్రాస ఉండదు 1 మార్కు

## భాగం – సి PART - C

## ( ప్రధాన వాచకం )

4. A. పద్యభాగం

a) కింద ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. 1× 6 =6

భరతకులంబు = (మీ) భరతవంశము

ధర్మమును = ధర్మమునూ

పాడియున్ = న్యాయమునూ

సత్యమున్ = సత్యమునూ

పొత్తున్ = స్నేహమునూ

పెంపునున్ = గౌరవమునూ

కరుణయున్ = దయా గుణమునూ

కల్గియుండున్ (కల్గి + ఉండున్)= కలదని

అనగాన్ = అనేటట్లు

నుతిఁగన్నది (నుతిన్ + కన్నది)= పొగడ్తను, పొందింది

అందున్ = ఆ కురువంశము వారిలో

నీవున్ = నీవును

నీ యనుఁగు, దమ్ముడున్ = నీ ప్రియమైన, తమ్ముడునూ

సద్గుణోత్తరులరు (సత్ + గుణ + ఉత్తరులరు)= మంచి గుణాలు కలవారిలో శ్రేష్ఠులు

నీ తనయుల్ = నీ కుమారులు

యశోధురంధర శుభశీలురు; (యశః + ధురంధర, శుభశీలురు)= కీర్తి యొక్క

ధురంధర = భారాన్ని వహింపగల

శుభశీలురు = మంచి నడవడి కలవారు.

ఈ, సుచరిత, క్రమము = ఈ, సత్ప్రవర్తన, పరంపరను

ఇప్పుడు = ఇప్పుడు

తప్ప నేటికిన్ (తప్పన్ + ఏటికిన్) = తప్పిపోడం ఎందుకు ?

(లేదా)

పాపము చేతన్ = పాపము చేయుట చేత

సారపు ధర్మమున్ (సారము + ధర్మమున్)= శ్రేష్ఠమైన ధర్మమునూ

బొంకుచేన్= అసత్యము చేత

విమల సత్యమున్ = నిర్మలమైన సత్యమునూ

పారమున్ = ఆవలి ఒడ్డును (అనగా తన లక్ష్యాన్ని)

పొందలేక= చేరలేక (గట్టెక్కలేక)

చెడఁబాఱినదైన (చెడబాఱినది + ఐన) = బాగా చెడిపోయినదైన

అవస్థన్ = స్థితిలో

దక్షులు = సమర్థులయినవారు

ఎవ్వారలు = ఎవరైతే

ఉపేక్షసేసిరి (ఉపేక్ష + చేసిరి)= ఉపేక్షించారోఆ స్థితి

వారలచేటు = వారివల్ల కలిగిన కీడు (వారికి కలిగిన కీడు)

అగున్ = అవుతుంది

కాని = కాని

దైవము = దైవము / దేవుడు

ధర్మ నిస్తారకము = ధర్మాన్ని ఉద్ధరించేది

అయ్యున్ = అవుతూ

సత్యశుభదాయకము = సత్యానికి, శుభాన్ని కల్గించేది

అయ్యునుండెడిన్ (అయ్యును + ఉండెడిన్) = అవుతూ, ఉంటుంది

b) ఈ కింద ఇవ్వబడిన రెండు ప్రశ్నలలో ఒకదానికి వంద పదాలలో సరియైన జవాబును రాయండి.

1 × 5 = 5

**I."భగీరథ ప్రయత్నం" పాఠ్య భాగ సారాంశం రాయండి?**

జ. భగీరథ ప్రయత్నం మోతులూరి పండరీ నాథరావు - శ్రీమత్ పండరీ నాథ రామాయణం - బాలకాండ ద్వితీయాశ్వాసం భగీరథుని తీవ్రమైన తపస్సు, బ్రహ్మ ప్రత్యక్షం కావడము, గంగ నేలపైకి వచ్చుటకు కోరడం - గంగను భరించుట గురించి ప్రశ్నించుట - శివుని కైతపము చేయుట దుష్కర తపస్సు శివప్రత్యక్షం- గంగా ప్రవాహం - శివుని పాతాళానికి తోక్కే ప్రయత్నము, గంగా - జహ్నుముని ఆశ్రమంను ముంచుట.

**II. గంగా ప్రవాహం ఎలా కొనసాగిందో తెలపండి**

బ్రహ్మ భగీరథునకు ఇచ్చిన వర ప్రభావంతో శివుడు గంగను తన శిరస్సుపై ధరిస్తానని భగీరథులకు మాట ఇవ్వడం. గంగ ఆగ్రహంతో మేఘం వంటి ధ్వని ని మించిన ధ్వనితో ముల్లోకాలకు భయాన్ని కలిగిస్తూ భయంకరంగా శివుని శిరస్సుపై అద్భుతంగా పడడం. శివుని మాయచే శివుని జటాజూటం అనే అడవిలో గంగ తిరగడం.బ్రహ్మాది దేవతలు అందరూ ఈశ్వరుని వద్దకు వచ్చి శివుని స్తుతించి గంగానది గర్వము నీ మాయచే దూరం అయింది, భగీరథునిపై దయచూపి గంగను విడిచి పెట్టమని కోరడం.

శివుడు ప్రసన్నుడై గంగను బిందు సరోవరంలో విడిచిపెట్టడం. హ్లాదిని, పావని, నందిని, సీత, సుచక్షువు, సింధు, ఆరు శాఖలుగా ప్రవహిస్తూ ఏడవ శాఖ భగీరథుని సమీపానికి ప్రవహించడం. భగీరథుని వెంట వస్తున్న గంగా నదిలో అన్ని దేశాల ప్రజలు సంతోషంతో స్నానాలు చేయడం. ఈశ్వరుని శరీరాన్ని తాకినందువలన ఇంద్రాది దేవతలు సైతం, ఋషులు, యక్షులు, గంధర్వులు గంగలో మునిగారు. గంగ ప్రవహిస్తూ వెళ్లి జాను మహర్షి యజ్ఞాన్ని భాగ్యం చేయడం మహర్షి గంగను మింగి వేయడం. దేవతలు జాహ్నమహర్షి వద్దకు వెళ్లి అగస్త్యుడు నేడు మరల వచ్చాడు. ఇప్పుడు గంగ గర్వమణిగిపోయింది గంగను విడిచి పెట్టమని కోరడం. జహన మహారాజు చేత విడిచిపెట్టబడిన గంగ-జాహ్నవి అనే పేరుతో ప్రవహించడం. భగీరథని వెంట ప్రవహిస్తూ వెళ్లిన గంగ సముద్రానికి వెళ్లి సగర పుత్రులు త్రవ్విన రంధ్రంలో ప్రవేశించి భగీరధుడు గంగను వెంటబెట్టుకుని పాతాళానికి వెళ్లడం. సగరపుత్రుల భస్మరాసులను తన జలముతో తడపడం సగరపుత్రులు పాప విముక్తిని పొంది స్వర్గానికి వెళ్లడం గంగా జాహ్నవి కుమార్తె కాబట్టి జాహ్నవి అనే పేరుతోను భగీరథుని పుత్రిక కాబట్టి భగీరథి అనే పేరుతోనూ.  ప్రవహించడం. ఈ విధంగా గంగా ప్రవాహం సాగడం.

c) కింద ఇవ్వబడిన అయిదు ప్రశ్నల నుండి మూడింటికి ఒకే వాక్యంలో సమాధానములను రాయండి. 3 × 1 = 3

I. వచన కవితా ప్రవీణ 1 మార్కు

II. జాతీయ గీతంలా 1 మార్కు

III. వర్ణభేదం 1 మార్కు

IV. తెల్లని పావురం 1 మార్కు

V. పచ్చని చెట్టు. 1 మార్కు

A. గద్యభాగం

a) కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నల నుండి రెండింటికి వంద పదాలలో సమాధానములను రాయండి.

I. కాకి మృగాన్ని రక్షించిన విధమును తెలియచేయండి. 2 × 5 = 10

నక్క జింకకు మాయ మాటలు చెప్పడం – కాకి కథ చెప్పడం - కాకి జింకను హెచ్చరించడం - నక్క మాటలు నమ్మి జింక స్నేహం చేయడం – జింక వేటగాడి వలలో చిక్కడం – కాకి ఉపాయంతో జింక తప్పించుకుని, నక్క మరణించడం. - నీతి : పరులకు హాని చేయగోరువారు, తామే చెడిపోదురు

II. తెలుగు భాషాభివృద్ధి వెనుకబడడానికి గల కారణాలను వివరించండి.

తెలంగాణ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వ విధానాల వల్ల తెలుగు దీపాలు దేదీప్యమానంగా అక్కడ ప్రకాశించలేకపోవడం. మాతృభాష ద్వారా విద్యా బోధన హైదరాబాద్ రాష్ట్రంలో పూర్తిగా లేకపోవడం. గ్రంథాలయం పెట్టుకోవడం కూడా కష్టంగా ఉండేది. కవి సమ్మేళనాలు, సరస్వతి సభలను జరుపుకోవడం ప్రభుత్వానికి కంటగింపుగా ఉండడం. ఆంధ్ర అనే పేరుతో ఏ ఉద్యమం సాగినా, దానిని ప్రభుత్వం శత్రుభావంతో చూసేది. ఆ రోజుల్లో సారస్వత కృషి కూడా రాజకీయ కృషి వలె రహస్యంగా జరగవలసిన అవసరం ఉండేది. తెలంగాణలో ప్రతి గ్రామంలో గొప్ప సంస్కృత, ఆంధ్ర పండితులు ఉన్నప్పటికీ వారు సభలలో కలిసి పరస్పరం అవగాహన చేసుకునే అవకాశాలు ఆ రోజుల్లో పూర్తిగా లేకపోయాయి. ఉర్దూ ప్రాధాన్యంగా పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ దశ వరకు బోధనా భాష కావడం వల్ల తెలుగు భాష యొక్క అభివృద్ధికి గొప్ప సంకట పరిస్థితి కలగడం. ఆ రోజుల్లో హైదరాబాద్ రాష్ట్రం ప్రత్యేక ద్వీపకల్పంగా తయారై అక్కడి ప్రజలను ఇతర ప్రపంచం నుండి వేరు చేయడం. స్వాతంత్ర్యం వచ్చే వరకు అక్షరాస్యులు సంఖ్య చాలా తక్కువగా ఉండేది. సంస్కృతం, తెలుగు పండితులకు తిండి, బట్ట కూడా లేక వారు తెలంగాణలో కృషించిపోయారు. ఈ విధంగా తెలుగు భాషా వికాసానికి తెలంగాణ ప్రాంతంలో గ్రహణం పట్టడం.

III. కొమర్రాజు లక్ష్మణరావు సాహిత్య సేవను తెలుపండి ?

కొమర్రాజు వేంకట లక్ష్మణరావుగారి సంకల్పం. - " భాషా నిలయముల, విజ్ఞాన చంద్రిక గ్రంథమండలిల " స్థాపన - మాడపాటి హనుమంతరావుగారు, సురవరం ప్రతాప రెడ్డిగారు, ఆదిరాజు వీరభద్రరావు గారు నాయకత్వం వహించడం - లక్ష్మణరావు గారి ఆశయాలు - తెలంగాణా సాహిత్యాభివృద్ధికి లక్ష్మణరావుగారి అడుగు జాడలలోనే కృషి చేశారు.

IV. సృజనాత్మకత గురించి రచయిత అభిప్రాయం తెలుపండి ?

'సృజనాత్మకత' అనేది, దేశంలో ఎక్కడి నుండైనా, ఏ మూల నుండియైనా తలెత్తుట - సృజనాత్మకతా పార్శ్వములు - సృజనాత్మకతను పెంపొందించుకోడానికి, ఏకాగ్ర ప్రయత్నం చేయడం - ప్రతి హృదయమూ సృజనాత్మకమే –

"సృజనాత్మకతకు, అవధులు లేవు - జీవన సరళుల్ని మారుస్తుంది - అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది - బలమైన సంకల్పములతో చేపట్టే కృషి వల్ల, సువ్యవస్థిత విశ్వాసాలకు ఎదురు ఈదగలుగుట.

V. సురవరం ప్రతాపరెడ్డి గారి సాహిత్య సేవను వివరించండి.

జ. సురవరం ప్రతాపరెడ్డి గారు సంపన్న కుటుంబీకులు. బి. ఎ. బి. ఎల్ పట్టభద్రులు. తమ జీవితమంతా తెలుగు భాషాభివృద్ధికి అర్పించిన త్యాగమూర్తులు, బహుభాషా వేత్తలు. అనేక గ్రంథాలు రాశారు. ఉత్తమ శ్రేణికి చెందిన పరిశోధకులు కూడాను. వీరు నిర్భయంగా గోల్కొండ పత్రికను నడిపిన సంపాదకులు. గోల్కొండ పత్రికలో రాసిన సంపాదకీయాలు అనేక విషయాలకు సంబంధించిన విజ్ఞాన నిక్షేపాలు. వీరు రామాయణ రహస్యాలు, హిందువుల పండుగలు, ఆంధ్ర సాంఘిక చరిత్ర మొదలైన పరిశోధనాత్మకమైన గ్రంథాలను కూడా రాశారు. ఈయన కవులు, కథకులు, విమర్శకులు, వ్యాసకర్తలు. ప్రతాప రెడ్డి గారు బహుముఖ ప్రజ్ఞాసంపన్నులు. ఆయన రాసిన నిరీక్షణ వంటి చిన్న కథలు కథానిక వాఙ్మయంలో మొదటి తరగతికి చెందుతాయి.

b) కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నలనుండి మూడు ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలను రాయండి.

| | | |
|---|---|---|
| I. అవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం. | 1 మార్కు | 3 × 1 = 3 |
| II. నూతన ఆవిష్కరణలకు, సరికొత్త సంఘటనలకు. | 1 మార్కు | |
| III. ఏ.పి.జే. అబ్దుల్ కలాం. | 1 మార్కు | |
| IV. సుందర హృదయాలనుండి. | 1 మార్కు | |

C. ఉపవాచకం -యాత్రా రచన

కింద ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒకదానికి నూట ఇరవై పదాలలో సమాధానమును రాయండి. 1 × 6 = 6

I. ముద్దు రామకృష్ణయ్య గారి ప్రథమ విదేశీయాత్ర సన్నాహాలు వివరించండి ?

ముద్దు రామాకృష్ణయ్య నా ప్రథమ విదేశయాత్ర -విద్యావేత్త వివిధ దేశాల పర్యాటకుడు డైరీల ఆధారంగా 18 అక్టోబర్ 1907 లో మంతని లో జననము. తండ్రి ఆదిలాబాద్ జిల్లాలో తాండూర్ లో టీచర్. 1936 లో కోహీరు కు వెళ్ళుట ఇంగ్లాండ్ కు వెళ్లాలని ప్రయత్నము స్కాలర్ షిప్ కై దరఖాస్తు - సాలార్జంగ్ సాయపడక పోవుట ధన్ రాజ్ ప్రతాప్ రాజ్ సమ్మతించకుండుట.

II. రచయిత డబ్బు సమస్య ఎలా తీరింది ?

రచయిత పరిచయము ప్రభుత్వంకు అప్పుకై అర్జీ- గిరివీ కోరుట తాండ్ర నరసింహారెడ్డి బండ్ ఇక్కుట ప్రభుత్వ తిరస్కారము ఉస్మానాబాద్ బదిలీ - ఈశ్వరునితో మొర - దరఖాస్తు చేయుట- ఫైలు క్లోస్: పాల్సీలు కుదువబెట్టినా డబ్బురాకపోవడం హమీదు గారి సిఫార్సు- విష్ణుదాస్ గారికి డబ్బు వేయుట విష్ణుదాస్ చిరాకు పడుట పాస్ పోర్ట్ దొరుకుట చివరికి డబ్బు సమస్య - మిగిలిన ప్రయాణానికి డబ్బు దొరికి సమస్య తీరుట. వంటి సమాచారము వివరణాత్మకంగా ఉండాలి.

## <u>భాగం - డి PART - D</u>

### <u>( సాహిత్య చరిత్ర )</u>

5. కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నలనుండి రెండింటికి నూరు పదాలలో సమాధానమును రాయండి.

I. దాశరధి కవితా శైలిని వివరించండి.

జ) దాశరధి బహుముఖ ప్రజ్ఞావంతుడు. నిరాడంబరత, స్నేహశీలం, అచ్చమైన భావుకథ ఆయనలో ఎప్పుడు తొణికిసలాడుతూ ఉంటాయి. ఆయన నిత్య చైతన్య శీలి; నిత్యం ఉత్సాహంగా ఉండేవారు. ముఖ్యంగా యువతరానికి ఆయన ఎంతో స్ఫూర్తినిచ్చేవారు. అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, నవమి, నవ మంజరి, దాశరధి శతకం, తిమిరంతో సమరం, ఆలోచనాలోచనాలు, గాలిబ్ గీతాలు మొదలైన రచనలు చేశారు. వచనం, కవిత, పద్యం, గేయం, ప్రతి కవిత ప్రక్రియని పరిపుష్టం చేసి తన ప్రతిభను చాటుకున్నారు. దాశరధి కవిత్వం ప్రధానంగా అభ్యుదయ దృక్పథం కలది. సామ్యవాదాన్ని ఆశించారు.

II. అల్లసాని వాని అల్లిక జిగిబిగి- ఈ వాక్యాన్ని సమర్థించండి.

జ) అల్లసాని పెద్దన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజాలలో అగ్రగణ్యుడు. పెద్దన కవితా ప్రతిభకి గీటురాయి వంటి అనదగిన గ్రంథం మన చరిత్ర. మన చరిత్రకు మూలమైన మార్కండేయ పురాణంలో కనపడని విశిష్ట వందనాలు మనుచరిత్రలో కనపడతాయి. ప్రవరుడు చూసిన హిమాలయాలని పెద్దన తన వర్ణనాచాతుర్యంతో 'అటజని కాంచె ' అనే పద్యంలో హిమాలయ వర్ణన అంత్యానుప్రాసలతో ఎంతో అందంగా కళ్లకు కట్టినట్లుగా రమణీయంగా వర్ణించబడుతుంది. ఆరవ అశ్వాసంలో పెద్దన చేసిన ఋతువర్ణనలు చాలా విచిత్రంగా ఉంటాయి. పెద్దన మనుచరిత్రలో తన కవుల వైభవాన్ని

అలంకారాల ద్వారా ప్రదర్శిస్తారు. 'అల్లసాని వాని అల్లిక జిగిబిగి ' అనే నానుడి ఉంది. జిగి అంటే కాంతి బిగి అంటే కూర్పు అంటే పట్టు. పెద్దన రచనలో ఒక ప్రకాశవంతమైన కూర్పు ఉంటుందని చెప్పవచ్చును.

III. శ్రీ శ్రీ “మహాప్రస్థానం” గురించి రాయండి.

జ) శ్రీ శ్రీ రాసిన “మహాప్రస్థానం” అనే పదానికి గొప్ప ప్రయాణం అని అర్థం. నెత్తురు కన్నీళ్లు తడిపి కొత్త టానిక్ తయారు చేశారు శ్రీశ్రీ. మాటల్ని కత్తులుగా, ఈటెలు మంటలుగా మార్చడం అతనికే చేతనవును. పద్యాలు చదువుతుంటే మాటలు కావు, అక్షరాలు కావు - ఉద్రేకాలు, బాధలు, యుద్ధాలు - అతని హృదయంలో నుంచి మన హృదయంలోకి నేరుగా గా పంపిన ఉత్సాహాల నెత్తురు కాలువల వలె అనిపిస్తుంది. శ్రీ శ్రీ 'మహాప్రస్థానం' లో 40 ఖండికలు ఉన్నాయి. ఈ సంకలనం లో మొదటి కవిత ‘మహాప్రస్థానం’ అయినా ముందుగా రచించిన కవిత "జయభేరి".

"నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను" అంటూ ప్రారంభం అయ్యే ఖండిక వాడుక భాషకి దగ్గరగా ముత్యాలసరంలో రాయబడింది. శ్రీ శ్రీ కంఠం తో పలుకుతున్న శ్రామికుడు. ప్రపంచాభ్యుదయం కోసం అతడు ఎన్నో త్యాగాలు చేశాడు. ఎంతో కృషి చేశాడు. ‘నేను సైతం’ అనే నుడికారం మానవజాతి చరిత్రలో పేరుకు కూడా నోచుకోని ఒక సామాన్యుడికి ప్రాముఖ్యం కలిగిస్తుంది.

IV. 'ధూర్జటి కాళహస్తీశ్వర మహత్యం' గురించి విశదీకరించండి.

జ) " శ్రీ విద్యానిధియై మహా మహిమచే " అంటూ మొదలయ్యే ఈ పద్యం శ్రీకాళహస్తి మహత్యం లోని తొలి పద్యం. ఇందులో ప్రబంధ కథా సూచన చేశారు. ఇందులో పేర్కొనబడిన వారంతా శివసాయిద్యం పొందిన వారు. శ్రీకాళహస్తీశ్వర మహత్యం క్షేత్రం మహత్యాన్ని తెలిపే కావ్యం. శ్రీ అంటే సాలెపురుగు కాలము అంటే పాము హస్తి అంటే ఏనుగు ఈ మూడింటి ఐతిహ్యం వల్ల శ్రీకాళహస్తి అనే పేరు వచ్చింది. పోతన తర్వాత రాజా నిరసనతో దేవునికే అంకితం ఇచ్చిన దైవభక్తి వస్తువుగా గల రచనలు చేసిన భక్త కవి ధూర్జటి.

## <u>భాగం - ఇ PART - E</u>

## <u>( సృజనాత్మక రచన )</u>

6. A)కింది వానిలో ఏదేని ఒక దానికి సంభాషణ రాయండి. $1 \times 6 = 6$

I. పత్రికా విలేఖరితో కళాశాల ఉత్సవం గురించి ఫోన్ లో వివరించే సంభాషణ.

కళాశాల వార్షికోత్సవం - కలం, కాగితం, - ముఖ్య అతిథి ఉపన్యాసం - ఉత్తేజకరం – బహుమతులు పాటలు - నృత్యాలు విలేఖరితో సంభాషించుట - ఇచ్చిన పదాల ఆధారంగా కనీసం పన్నెండు వాక్యాలు – విరామ చిహ్నాలు ఉపయోగించడం – సంభాషణా ధోరణిని కలిగియుండుట.

(లేదా)

II. ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చేయడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాషణ.

తహశీల్దార్ తో ఆదాయ పత్రందరఖాస్తు గురించి సంభాషించుట - కావలసిన పత్రాలు జతపరచుట – ఇచ్చిన పదాల ఆధారంగా కనీసం పన్నెండు వాక్యాలు – విరామ చిహ్నాలు ఉపయోగించడం – సంభాషణా ధోరణిని కలిగియుండుట.

B) అనువదించండి :- $1 \times 6 = 6$

అల్లూరి సీతారామరాజు జులై 4, 1897న విశాఖపట్నం తీరప్రాంతానికి సమీపంలోని ఒక చిన్న గ్రామంలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు, రామరాజు తన జీవితంలో చాలా ప్రారంభంలోనే దేశభక్తి ప్రసంగం ద్వారా బలంగా ప్రభావితమయ్యారు. ఒక స్నేహితుడు అతనికి కింగ్ జార్జ్ చిత్రం ఉన్న కొన్ని బ్యాడ్జీలను ఇచ్చినప్పుడు, 13 ఏళ్ల రాజు ఒక్కటి తప్ప అన్నింటినీ విసిరాడు. అతను దానిని తన చొక్కా మీద పిన్ చేసి ఇలా అంటాడు: "వాటిని ధరించడం అంటే మన దాస్యాన్ని చాటుకోవడం. కానీ ఒక విదేశీ పాలకుడు మన జీవితాలను చితకబాదుతున్నాడని మీ అందరికీ గుర్తు చేయడానికి నేను దానిని నా గుండె దగ్గర నా చొక్కాపై పిన్ చేసాను."

స్వాతంత్ర్య పోరాటం మరియు ఆదివాసీల సంక్షేమానికి ఆయన చేసిన కృషి. అతని తండ్రి మరణం తరువాత, అతని పాఠశాల విద్యకు అంతరాయం ఏర్పడింది మరియు అతను తీర్థయాత్రకు వెళ్లి తన యుక్తవయస్సులో పశ్చిమ, వాయువ్య, ఉత్తర మరియు ఈశాన్య భారతదేశంలో పర్యటించాడు. బ్రిటీష్ పాలనలో దేశంలోని సామాజిక-ఆర్థిక పరిస్థితులు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో, అతనిని తీవ్రంగా కదిలించాయి. ఈ ప్రయాణాలలో, అతను చిట్టగాంగ్‌లో (ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉంది) విప్లవకారులను కలుసుకున్నాడు.

బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించాలని రామరాజు సంకల్పించారు. తూర్పు కనుమలలోని ఆదివాసీ ప్రాంతాలను (విశాఖపట్నం మరియు గోదావరి జిల్లాల వెంట ఉన్న అటవీ ప్రాంతం) తన నివాసంగా చేసుకున్నాడు మరియు కడు పేదరికంలో మగ్గుతున్న ఆదివాసీల కోసం "మన్యం"లో పని చేయాలని నిర్ణయించుకున్నాడు. (అటవీ ప్రాంతం) అతను వారి మధ్య పని చేయడం ప్రారంభించాడు మరియు వారికి విద్యను అందించడం ద్వారా వారికి సహాయం చేసాడు, అతను తన విస్తృతమైన ప్రయాణాల నుండి పొందిన అపారమైన జ్ఞానాన్ని ఉపయోగించి బ్రిటీష్ వారిపై తన పోరాటానికి కేంద్రంగా నిర్ణయించుకున్నాడు.

<u>**Note:**</u> అన్ని ప్రశ్నల యొక్క సమాధానాలలో పై ముఖ్యాంశాలు అన్నీ ఉండి, అక్షర దోషాలు/వ్యాకరణ దోషాలు ఏమీ లేనట్లైతే పూర్తి మార్కులు కేటాయించవచ్చు.